


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

06 శుక్రవారం నవంబర్ 2026 పేజీలు: 3

సదర్ ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ, నవంబర్ 5(సత్యనిష్ఠ): నల్గొండ పట్టణంలో సదర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదర్ ఉత్సవం పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. నల్గొండ పట్టణంలోని ఇందిరమ్మ భవన్ వద్ద ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 21వ తేదీన నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో సదర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదర్ సమ్మేళనానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని సదర్ ఉత్సవ సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్ది శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే సదర్ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సదర్ సమ్మేళనానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్ని కుల సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, అన్ని మతాల వాళ్లు, యువత, మహిళలు, వ్యాపారవేత్తలు, మేధావులు ప్రతి ఒక్కరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కులమతాలకు అతీతంగా సోదరభావం, సామాజిక ఐక్యత, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ఈ సదర్ సమ్మేళనం ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షిస్తున్నామని మద్ది శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సదర్ ఉత్సవ సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్ది శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నల్గొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, నల్గొండ కార్పొరేటర్లు గుండెబోయిన పుష్పలత వెంకన్న యాదవ్, అల్లి సుభాష్ యాదవ్, అల్లి మల్లికార్జున్ యాదవ్, వజ్జ రమేష్ యాదవ్, గోగు గణేష్ యాదవ్, పిల్లి రమేష్ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్, శ్రీకృష్ణ అష్టమి అధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, సదర్ ఉత్సవ ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన శివ యాదవ్, ఉత్సవ కమిటీ కార్యదర్శులు ఉడుత సైదులు యాదవ్, కాటబోయిన యాదగిరి యాదవ్, సుంకరబోయిన వెంకన్న యాదవ్, మెరుగు శంకర్ యాదవ్, గుండెబోయిన రఘు యాదవ్, ఉడుత అశోక్ యాదవ్, కునుకుంట్ల శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

దేవరకొండలో నిరాహార దీక్ష - డబ్బిసర్ పెంటోజీ



దేవరకొండ, నవంబర్ 5: సత్యనిష్ఠ ప్రతినిధి దేవరకొండ బస్టాప్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు డబ్బిసర్ పెంటోజీ నాయకత్వంలో నిరాహార దీక్ష చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో 18,000 మంది ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరాహార దీక్షకు మద్దతుగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ తన సంఘీభావం తెలిపారు. ఆర్టీసీ సంస్థకు సర్వీసులో ఉన్నన్ని సంవత్సరాలు సేవ చేసి సంస్థ అభ్యున్నతికి కృషి చేసిన ఉద్యోగులకు రిటైర్ అయిన తరువాత బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం తమ మీద చిన్నచూపు చూడటం తగదని వాపోయారు. వీరి నిరాహార దీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు సంఘీభావం తెలుపుతూ వస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించేంత వరకు ఈ నిరాహార దీక్ష విరమించేది లేదని అంటున్నారు. ఈ కార్యక్రమంలో డబ్బిసర్ పెంటోజీ, కుంభం శ్రీనివాస్ గౌడ్, రామాచారి, దీప్లా నాయక్, బిఆర్ రాములు, కదర్ పాషా, షంషోద్దీన్, ఈశ్వర్, కిషన్ జీ, విఎల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాల్స్‌లో పనిచేసే వాళ్లను కూర్చో నివ్వాలి

- **మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు**



సత్యనిష్ఠ,మిర్యాలగూడ, నవంబర్ 5: రోజు రోజు అనూహ్యంగా వస్తున్న అత్యంత ఆధునిక శస్త్ర సాంకేతిక మార్పులతో మానవ జీవితాలు సంక్లిష్ట మౌ తున్నవి. ఇవ్వాళా దేశవ్యాప్తంగా పెద్ద నగరాలు నుంచి చిన్న పట్టణాలవరకు "మాల్స్ " వాణిజ్య వ్యాపార కేంద్రాలు వెలిచాయి. ఇంకోవైపు గ్రామీణ వ్యవ సాయ వృత్తులు విధ్వశీసమై పల్లె లు పట్నాలకు బాట పట్టిండ్రు.. మాల్స్ లో పని చేసే వాళ్లకు
అనేక సమస్య లు ఇక్కట్లు ఎదురవుతున్నవి. మాల్స్ లో పని చేసే వాళ్లకు పని గంటలు పెరి గినవి. దాదాపు పది గంటలు పనిచేస్తున్నారు. సరైన మరుగుదోడ్లు ఉండటం లేదు. సురక్షిత మంచి నీళ్లు అందడం లేదు. ఉదయం వేళ హడావిడిగా వండుకొని తెచ్చిన ఆహారం తినడానికి బాగుశీడటం
లేదు.జీతాలు కూడా వేతన చట్టం ప్రకారం ఉండటం లేదు..ముఖ్యంగా మాల్స్ జరిగే వ్యా పా రాలు
అన్ని నిలబడి చేయాల్సి వస్తుంది.అట్లా ప్రతి రోజు పది గంటలు నిలబడటం వలన పనిచేసే వారికి వెరికోసిల్, కీళ్ళ నొప్పులు,నడు ము నొప్పులు, నీరసం ముఖ్యంగా మహిళల కు అనేక ఆరోగ్య సమస్యలు ఎదు రౌతున్నవి.
ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని

1.ఎనిమిది గంటల పని విధానం.
2.షిఫ్ట్ విధానంలో చేయించాలి.
3.కూర్చోవడానికి ఇన్ని నిముషాలు అని కేటా యించాలి.
కెమెరాలున్నవి కాబట్టి, పని వేళల్లో ఎక్కువ సేపు కూర్చో కుండా చూ సుకోవచ్చు.
4,జీతాలు పెంచాలి.
5,మంచినీళ్లు ,పండ్లు,చిరు తిండి ఏర్పాటు చేయాలి.
6, వీళ్ళకోసం ప్రత్యేకంగా మరుగుదోడ్లు ఏర్పాటు చేయాలి.
తెలంగాణ ప్రభుత్వం, అధికారులు,ప్రజా ప్రతి నిధులు వెంటనే స్పందించి
రాజధాని నుంచి అన్ని జిల్లా కేంద్రాలలో, నగరాలు, పట్టణాలల్లో ని అన్ని మాల్స్ ల్లో కూర్చునే సౌకర్యం తో పాటు మిగతా వసతలు కూడా ఏర్పాటు చేయాలని మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు తెలిపారు.

చెన్నకేశవపురంలో ఆర్థిక సమ్మిళిత సంతృప్త ప్రచార కార్యక్రమం



కోదాడ - నవంబర్ 5 (సత్యనిష్ఠ): కోదాడ నియోజక వర్గ పరిధి లోని నడిగూడెం మండలం చెన్న కేశవపురం గ్రామంలో ఆర్బీఐ ఆదేశాల మేరకు ఆర్థిక సమ్మిళిత సంతృప్త ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నడిగూడెం బ్రాంచ్ మేనేజర్ అనుష మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక అక్షరాస్యత, ప్రభుత్వ ఆర్థిక పథకాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ చేయడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆర్థిక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆఫీస్ అసిస్టెంట్ జనార్ధన్, ఫీల్డ్ అసిస్టెంట్ అంబేద్కర్, కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుడు మేకల నాగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామీణ ప్రజలకు ఆర్థిక సేవలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో గ్రామీణ ప్రజలకు ఉపయోగ కరమని పాల్గొన్నవారు అభిప్రాయ వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి



కోదాడ - నవంబర్ 5 (సత్యనిష్ఠ) తెలంగాణ రాష్ట్రంలో 2027వ సంవత్సరంలో జరిగే యం ఎల్ సి ఎన్నికలలో 2023 వ సంవత్సరం వరకు డిగ్రీ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ తమ యం ఎల్ సి ఓటు నమోదు చేసు కోవాలని కోరుతూ గురువారం నాడు కోదాడ మండల పరిధి లోని తమ్మర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు జి.రాజు మరియు ఉపాధ్యాయు లకు అవగాహన కరపత్రం అందజేసిన యం యస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈవో సేకు శ్రీనివాసరావు, ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ యం ఎల్ సి ఓటు నమోదు చేసుకునే వారు తమ యం యస్ కళాశాల ఆఫీస్ లో సంప్రదించ వచ్చన్నారు.

మిర్యాలగూడలో ఇంటర్‌సిటీ రైళ్లకు హాల్టింగ్

కల్పించాలిదక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు విజ్ఞప్తి - జాజుల లింగంగౌడ్



మిర్యాలగూడ, నవంబర్ 5: సత్యనిష్ఠ ప్రతినిధి: సికింద్రాబాద్ – విజయవాడ ఇంటర్‌సిటీ 12796 ఎక్స్‌ప్రెస్ రైలును, విజయవాడ – లింగంపల్లి ఇంటర్‌సిటీ 12795 ఎక్స్‌ప్రెస్ రైలును మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలపాలని హైదరాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ కార్యాలయంలో బీసీ సంయుక్త కార్యాచరణ సమితి రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో విధులు నిర్వహించే ఉద్యోగులు, ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా ప్రారంభించిన సికింద్రాబాద్ – విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలపకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో ఆపే విధంగా చూడాలని కోరినట్లు జాజుల లింగంగౌడ్ తెలిపారు. మిర్యాలగూడ పట్టణం వాణిజ్య, వ్యాపార రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతం నుంచి ప్రతిరోజూ అనేకమంది వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు, సామాన్య ప్రయాణికులు వివిధ పనుల నిమిత్తం గుంటూరు, విజయవాడ నగరాలకు రాకపోకలు సాగిస్తున్నారని అన్నారు. అదే విధంగా విజయవాడ నుంచి ప్రారంభమయ్యే లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును కూడా మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలిపితే ఈ ప్రాంత ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ప్రయాణికుల అవసరాలు, మిర్యాలగూడ ప్రాంత అభివృద్ధి, వాణిజ్య ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని సికింద్రాబాద్ – విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌తో పాటు విజయవాడ – లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ సౌకర్యం కల్పించే విధంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని బీసీ సంయుక్త కార్యాచరణ సమితి తరపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

ఏఐకేఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి:నాగారపు పాండు

- 10 వేల మందితో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు
- హుజూర్‌నగర్ నుంచి 200 మంది యువతీ యువకులు పాల్గొనాలి



సత్య నిష్ఠ ఆర్ సి హుజుర్నగర్: పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ మాజీ డివిజన్ నాయకులు నాగారపు పాండు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్ అధ్యక్షతన హుజూర్‌నగర్ పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రెడ్ షర్ట్ వాలంటీర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లడుతూ ఈ మహాసభల సందర్భంగా నవంబర్ 15న నల్లగొండలోని ఎన్జీ కాలేజీ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మంది రైతులతో భారీ ప్రదర్శన నిర్వహించి, అనంతరం లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని, తెలంగాణ రాష్ట్రాన్ని కరువు రాష్ట్రంగా ప్రకటించి రూ.50 వేల కోట్ల కరువు సహాయం అందించాలని డిమాండ్ చేశారు నల్లగొండలో జరిగే మహాసభల విజయవంతానికి 10 వేల మందితో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణం నుంచి 200 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లుగా యువతీ యువకులు ఈ మహాసభల్లో పాల్గొని కవాతును, బహిరంగ సభను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ పట్టణ కమిటీకి సూచించారు. ఈ మహాసభలు రైతాంగ సమస్యలు, వ్యవసాయ రంగ భవిష్యత్తు, రైతుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై దేశవ్యాప్త చర్చకు కీలక వేదికగా నిలవనున్నాయని నాయకులు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా నుంచి రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్నదాతను కాపాడటం అంటే దేశాన్ని కాపాడటమేనని, శ్రమజీవుల హక్కులను పరిరక్షించకుండా సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధ్యం కాదని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 1.58 కోట్లకు పైగా సభ్యత్వంతో అఖిల భారత కిసాన్ సభ ప్రపంచంలోనే అతిపెద్ద రైతాంగ ఉద్యమ సంస్థగా కొనసాగుతోందన్నారు. సామ్రాజ్యవాదం, భూస్వామ్యానికి వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మక పోరాటాల వారసత్వాన్ని కొనసాగిస్తూ రైతాంగ హక్కుల కోసం నిరంతరం పోరాడుతోందని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, తెభాగా, వర్లీ ఆదివాసీ, పున్నప్ర-వయలార్, సుర్మా లోయ రైతాంగ పోరాటాల స్ఫూర్తితో నయా ఉదారవాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను నిర్మిస్తోందన్నారు. ఆ చారిత్రాత్మక పోరాటాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా రైతులను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత కిసాన్ సభ నిరంతరం కృషి చేస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు పల్లె వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి లోహిత్, డివైఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులు రామాల అనిల్, గొబ్బి రాము, నక్కెనబోయిన శంకర్, అనిల్, దుగ్గి ప్రవీణ్, విజయ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి



కోదాడ – నవంబర్ 5 (సత్యనిష్ఠ) కోదాడ నియోజక వర్గ పరిధి లోని నడిగూడెం మండల కేంద్రంలో శ్రీ శిరిడి సాయిబాబా మందిరములో 25వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలు అనంతరం బాబా వారికి పుష్పాలంకరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి బాబా వారిని దర్శించు కుని ఆయన కృపకు పాత్రులయ్యారు. భజనలు, సత్సంగం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ హాజరయ్యారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరికి జీవితంలో ఆధ్యాత్మికత ఒక భాగం అని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు ఎంతో ఘనంగా వార్షికోత్సవ వేడుక లను నిర్వహించిన కమిటీ సభ్యులను వారు అభినందించారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తాము అన్ని రకాలుగా సహకరిస్తామని పేర్కొన్నారు. వారిని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. దాతలను వారు అభినందించారు. వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన దాతలను కమిటీ సభ్యులు సన్మానించారు. తీర్థప్రసాదాల వినియోగం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ ఎంతో నిష్టతో అభిషేకాలు, పుష్పాలంకరణ ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పందిరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవంబర్ 15 నల్గొండలో జరిగే రైతు బహిరంగ సభను జయప్రదం చేయండి

ములకలపల్లి రాములు పిలుపు



కోదాడ, నవంబర్ 5: మనం ప్రతినిధి: నల్గొండలో నవంబర్ 15న జరిగే రైతు బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. కోదాడలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాల అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టబడిందని, స్వామినాథన్ సిఫారసుల అమలు, ఎంఎస్పి చట్టం కోసం పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో మేదరమట్ల వెంకటేశ్వర రావు, కోటగిరి వెంకట నారాయణ, షేక్ సైదా, బురి శ్రీరాములు, బచ్చలకూరి స్వరాజ్యం, బెల్లంకొండ సత్యనారాయణ, జుట్టుకొండ బసవయ్య, అలసగాని బ్రహ్మయ్య, రాపోలు సూర్య నారాయణ, నాగటి రాములు, కాసాని కిషోర్, కోటేశ్వరరావు, చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి, సోమపంగు జానయ్య, తుమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంపాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

పి.ఏ.పల్లి, నవంబర్ 5: సత్యనిష్ఠ ప్రతినిధి: ప్రతి ఒక్కరు తుల్జా భవాని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని, గురువారం పి.ఏ.పల్లి మండలం, పాలపట్టి తండాలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆధ్యాత్మికత మనిషిలో మంచి ఆలోచనలు, సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి



మండల పార్టీ అధ్యక్షులు వెలుగూరి వల్లపు రెడ్డి, సీనియర్ నాయకులు రెట్టినేని ముత్యపు రావు, సర్పంచులు రైనబోయిన శ్రీను, కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, దూదిపాల రాజేందర్ రెడ్డి, ఆడెపు నగేష్, రామావత్ కిషన్, హన్మ నాయక్, మాజీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు అర్వపల్లి నర్సింహా, వంగల కృష్ణా రెడ్డి, మద సుధాకర్ గౌడ్, మునగాల అంజి రెడ్డి, కర్నాటి రవీంద్ర, ఎర్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద అడిశర్లపల్లిలో ప్రధానం కార్యక్రమం

- **హాజరైన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



పి.ఏ.పల్లి, నవంబర్ 5: సత్యనిష్ఠ ప్రతినిధి: పెద్ద అడిశర్లపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రధానం కార్యక్రమంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఆమె నూతన జీవితంలోకి అడుగుపెడు తున్న సందర్భంగా ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖసం తోషాలతో కలకాలం ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు.

భారత రాష్ట్ర సమితిలో పలువురి చేరికలురవీంద్ర కుమార్ సమక్షంలో కాంగ్రెస్ నాయకులు చేరిక

పి.ఏ.పల్లి, నవంబర్ 5: సత్యనిష్ఠ ప్రతినిధి: గురువారం పెద్ద అడిశర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొలిగొర్ల కొండల్ తో పాటు పలువురు జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, అడ్డమైన హామీలు, అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, కేసీఆర్ కి ఎప్పుడు ఓటు వేయాలా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని



అన్నారు. ప్రస్తుత పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్ ధన బలాన్ని నమ్ముకుందని, యువత ప్రకటన పేరుతో విద్యార్థులను, నిరుద్యోగ యువతీ, యువకులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, అన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో గతంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగూరి వల్లపు రెడ్డి, నేనావత్ కిషన్ నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, రామావత్ కొండలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.